# వార్షిక శిఖరాగ్ర సమావేశము కొరకై ప్రధాన మంత్రి జపాన్ పర్యటన

## (నవంబర్ 11-12, 2016)

అక్టోబర్ 28, 2016

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది 11-12 నవంబర్, 2016 లలో జపాన్ కు అధికార పర్యటన పై వెళ్తున్నారు. ఈ పర్యటనలో, ప్రధాన మంత్రి మోది హిస్ మెజెస్టీ జపాన్ చక్రవర్తి తో ఆడియన్స్ పొందుతారు మరియు జపాన్ ప్రధాన మంత్రి షింజో అబే తో వార్షిక శిఖరాగ్ర సమావేశము జరుపుతారు.

PM మోది మరియు PM అబే ల మధ్య ఇది మూడవ వార్షిక శిఖరాగ్ర సమావేశము. ఆగష్టు-సెప్టెంబర్ 2014 లో, PM మోది భారత్ పక్కన వున్న పొరుగుదేశాలకు అవతల చేసిన మొదటి ద్వైపాక్షిక పర్యటన అయిన జపాన్ పర్యటనలో, ద్వైపాక్షిక బంధాన్ని 'ప్రత్యేక వ్యూహాత్మక మరియు అంతర్జాతీయ భాగస్వామ్య' స్థాయికి నవీకరణ చేసారు. డిసెంబర్ 2015 లో న్యూ ఢిల్లీ లో జరిగిన చివరి శిఖరాగ్ర సమావేశములో ఇండో-పసిఫిక్ ప్రాంతములో మరియు ప్రపంచములో శాంతి మరియు శ్రేయస్సు సాధించటానికై కలిసి పనిచేసే దృష్టికోణపు పత్రం యొక్క రూపురేఖలను PM మోది మరియు PM అబే రూపొందించారు.

భారత్ మరియు జపాన్ ల మధ్య వున్న విస్తృత మరియు క్రియాశీల భాగస్వామ్యాన్ని ఇద్దరు నేతలు ద్వైపాక్షిక, పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై విస్తృత చర్చలు జరిపి మరింత బలపరచేందుకు రాబోయే వార్షిక శిఖరాగ్ర సమావేశము ఒక సందర్భం కానున్నది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 28, 2016